**ఏ కవ్వింపు లేకుండానే పాకిస్తాన్ చేసిన కాల్పుల విరమణ ఉల్లంఘన లో భారత సైనికుని మృతి పై పిలువబడి డెమార్చే ఇవ్వబడ్డ పాకిస్తాన్ హై కమిషన్ అధికారి**

ఆగష్టు 09, 2017

కృష్ణ ఘటి సెక్టార్ లో 8 ఆగష్టు 2017 న ఎటువంటి కవ్వింపు లేకుండానే కాల్పుల విరమణ ఉల్లంఘన కు పాకిస్తాన్ బలగాలు పాల్పడ్డ సంఘటనలో మృతి చెందిన భారత సైనికుని విషయమై ఈ రోజు న్యూ ఢిల్లీ లోని పాకిస్తాన్ హై కమిషన్ నుండి కౌన్సెలర్ తారిక్ కరీం విదేశీ వ్యవహారాల మంత్రాలయానికి పిలువబడ్డారు మరియు తీవ్ర నిరసన తో కూడిన డెమార్చే ను అందుకున్నారు. ఈ ఘటనను తీవ్ర పదజాలంతో ఖండించటం జరిగింది మరియు ఇటువంటి ప్రాణ నష్టం అత్యంత గర్హించదగిన విషయమని తెలియచేయడమైనది.

లైన్ ఆఫ్ కంట్రోల్ (LoC) మరియు అంతర్జాతీయ సరిహద్దు (IB) వెంట కొనసాగుతున్న పాకిస్తాన్ బలగాల యొక్క ఎటువంటి కవ్వింపు లేకుండానే కాల్పుల విరమణ ఉల్లంఘన ఘటనల పై మన ఆందోళనను కూడా పంచుకోవడమైనది. నిగ్రహం పాటించాలని మరియు శాంతి మరియు ప్రశాంతత ను నిలబెట్టివుంచటానికి 2003 యొక్క కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి వుండాలని అనేక మార్లు ఇచ్చిన పిలుపుల తరువాత కూడా, పాకిస్తాన్ బలగాలు ఈ సంవత్సరం ఇంత వరకు LoC వెంట ఏ కవ్వింపు లేకుండా 301 కాల్పుల విరమణ ఉల్లంఘన ఘటనలకు పాల్పడ్డారు.

న్యూ ఢిల్లీ
9 ఆగష్టు, 2017